# విజయం


అక్షర సమరానికి నాంది..

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

పేజీలు : 08

శనివారం /జూలై 15 / 2023

https://vijayamdaily.com



## తెలంగాణలో కిలాడీ రాజకీయ క్రీడా మొదలైంది..

### బంగారు తెలంగాణ పేరుతో ఓట్ల రాజకీయం

### పిట్టలదొర మాటలతో ప్రజలని గాలికి వదిలేశారు

- కాంగ్రెస్ ను ముందు పెట్టి బీజేపీని బధనం చేసే ప్రయత్నం
- విలేకర్ల సమావేశంలో మండిపడిన బీజేపీ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి
- ఈనెల 29న సేవా-సుపరిపాలన సభ ఖమ్మంలో జరగబోతుంది
- జాతీయ స్థాయి నాయకత్వం హాజరువుతుందన్న పొంగులేటి

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

తెలంగాణలో కిలాడి రాజకీయ క్రీడా మొదలైందని, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు హైడ్రామాకు తెరలేపి ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని బీజేపీ జాతీయ నాయకులు, తమిళనాడు రాష్ట్ర పార్టీ ఇన్ చార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుజరాత్ లో వచ్చిన తుఫాన్ కారణంగా అమిత్ షా ప్రోగ్రామ్ గతంలో వాయిదా పడిందని తెలిపారు.

➤ వివరాలు 06లో..

## (విజయం ఎఫెక్ట్)

## జిల్లా ప్రజలకు శుభవార్త

- తాగునీటి సమస్యకు ఫుల్ స్టాప్
- పాలేరు జలాశయంకు చేరిన కష్ణమ్మ నీరు
- నాగార్జున సాగర్ నుంచి విడుదల చేసిన అధికారులు
- గంటగంటకు పెరుగుతున్న పాలేరు జలాశయం నీటిమట్టం
- నాయకన్ వద్ద ఇన్లోను పరిశీలించిన ఎన్ఎస్పీ సీఈ, ఈఈ
- తాగునీటి అవసరాల కోసమే నీటిని విడుదల చేశాం : సీఈ



(కూసుమంచి-విజయం న్యూస్)

ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్, సూర్యపేట జిల్లా ప్రజలకు ఎన్ఎస్పీ అధికారులు శుభవార్త చెప్పారు.. నాగార్జున సాగర్ డ్యామ్ అడుగంటుతుండటంతో పాటు పాలేరు జలాశయం అడుగంటి డెడ్ స్టోరేజీకి నీటిమట్టం పడిపోడంతో మూడు జిల్లాలకు తాగునీటి సమస్య జఠలమయ్యే అవకాశం ఉంది. పాలేరు జలాశయంలోని మిషన్ భగీరథ ప్రాజెక్టు కాలువకు నీళ్లు అందక పోవడంతో సుమారు 75 గ్రామాలకు వారం రోజుల పాటు తాగునీటిని అందించలేమని మిషన్ భగీరథ అధికారులు ప్రకటించారు.

➤ వివరాలు 06లో..

## రాష్ట్రపతి భవన్ సందర్శన

- నామ సమక్షంలో ప్రజా ప్రతినిధులకు తేనేటి విందు
- సమస్యలపై నామ కు వినతి-సన్మానం
- నామ నేతృత్వంలో పార్లమెంట్, లైబ్రరీ సందర్శన



న్యూఢిల్లీ / ఖమ్మం, జూలై 14 (విజయం న్యూస్):

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నిర్దేశకత్వం...నేతృత్వంలో వారి ఆహ్వానం మేరకు విజ్ఞాన యాత్రలో భాగంగా ఖమ్మం నుంచి ఏపీ ఎక్స్ ప్రెస్ లో న్యూఢిల్లి వెళ్లిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా ప్రతినిధుల బృందం శుక్రవారం న్యూఢిల్లీ చేరుకుంది. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు న్యూఢిల్లీలో ఎంపీ నామ నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం ఎంపీ నామ ఇచ్చిన ఆతిద్యాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో వారంతా ఎంపీ నాగేశ్వరరావుతో భేటీ అయిన తర్వాత నామ తో కలసి తేనేటి విందులో పాల్గొన్నారు.

➤ వివరాలు 06లో..

## అధైర్య పడొద్దు అండగా ఉంటా..

### జెడ్పీ చైర్మన్ కోరం

(ఇల్లెందు-విజయం న్యూస్)

ఇల్లందు నియోజకవర్గం, కామేపల్లి మండలం, జోగ్గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరురాలు మాలోత్ శాంతి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేసి,అధైర్య పడొద్దు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో వారివెంట మాజీ ఎంపీటీసీ హట్కర్ పార్వతి, వార్డు మెంబర్లు జరుపుల గణేష్,జరుపుల జాను, మాలోత్ బావుసింగ్,



➤ వివరాలు 06లో..

# జిల్లాలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పకడ్బందీగా రూపకల్పన చేయండి




### రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**ఖమ్మం, జూలై 14(విజయం న్యూస్):**

జిల్లాలో డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై సమీక్షా సమావేశం 2023 –అవగాహన, ఈ.వి.ఎం. లు, వి.వి. ప్యాట్ ల ఉపయోగం కోసం డిజిటల్ ఔట్రీచ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండవ విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల ముందు, మనకు వచ్చిన ప్రతి దరఖాస్తు స్క్రూటినీ పూర్తి చేయాలని, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరణ పూర్తి చేయాలని, ఇంటికి 6 కంటే అధికంగా ఉన్న ఓటర్ల వివరాల ధృవీకరణను పూర్తి చేయాలని తెలిపారు. ఓటరు జాబితా నుంచి పెద్ద ఎత్తున ఓటర్ల వివరాలు తొలగించిన నేపథ్యంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని, ఫోటో సిమిలర్ ఎంట్రీ, డబుల్ ఎంట్రీ తొలగించాలని అన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే నేపథ్యంలో వచ్చిన దరఖాస్తులు, ఆన్ లైన్ ద్వారా ఫారం 6, ఫారం 7, ఫారం 8 క్రింద వచ్చిన దరఖాస్తులను జూలై 27 నాటికి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద భారత ఎన్నికల సంఘం నిర్దేశాల మేరకు ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని మౌళిక వసతులు ఉండాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపుల ఏర్పాటు, లైటింగ్, త్రాగు నీరు, అవసరమైన ఫర్నీచర్, పురుషులకు, స్త్రీలకు ప్రత్యేకంగా టాయిలెట్లు, ఇతర సదుపాయాలు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటర్ల సంఖ్య ఎక్కువ ఉంటే నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం రూపోందించిన జిల్లా ఎన్నికల ప్రణాళికను సమర్పించాలని సూచించారు. జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బంది, అందుబాటులో ఉన్న సిబ్బంది, వారికి శిక్షణ తదితర అంశాలతో సంపూర్ణ సమాచారంతో ప్రణాళిక రూపోందించాలని తెలిపారు. జిల్లాలో జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో ఈవిఎం, వివిప్యాట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశం నుంచి జూలై 28 నుంచి స్విప్ కార్యక్రమాలు విస్తృతం చేయాలని, స్విప్ కార్యక్రమాల నిర్వహణపై రాజకీయ పార్టీలకు సమాచారం అందించాలని అన్నారు. ఎఫ్.ఎల్.సి పూర్తయిందని, సరిగ్గా పని చేస్తున్న , ఈవిఎం, వివిప్యాట్ యంత్రాల వివరాలు రాజకీయ పార్టీలకు ఇవ్వాలని, ఈవిఎం, వివిప్యాట్ యంత్రాలు ఉండే స్ట్రాంగ్ రూంకు పటిష్ట భద్రత కల్పించాలని, ఫైర్ ప్రమాదం నియంత్రణ కోసం ఫైర్ అలారంలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో ఫారం-6, 7, 8 దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరిస్తామన్నారు. బూత్ స్థాయి అధికారుల డోర్ టు డోర్ వేరిఫికేషన్ ప్రక్రియ జూన్ మాసంలోనే పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. తొలగించిన ఓట్ల పరిశీలన పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. వివిప్యాట్, ఓటింగ్ యంత్రాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేయనున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ వారిగా ఎన్నికల నిర్వహణ కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్. శిరీష, కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ శైలజ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాం బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటా అన్వోవేటర్‌లో నమోదు చేయాలి

### వాల్ పోస్టర్‌ను అవిష్కరించిన కలెక్టర్

**ఖమ్మం, జూలై 14(విజయం న్యూస్):**

గ్రామ స్థాయిలో విభిన్న రంగాల్లో నూతన ఆవిష్కరణలు జరిగివుంటే వాటిని ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఇంటింటా ఇన్నోవేటర్‌కు సంబంధించి పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దైనందిన జీవితంలో మనం ఎదుర్కొనే సమస్యలను చిట్కాలతో సులువుగా చేయగలిగే ప్రతీది ఆవిష్కరణనే అని తెలిపారు. ఇలాంటి నూతన ఆవిష్కరణలు వ్యవసాయ రంగంలో గ్రామ స్థాయిలో అనేకం వుంటాయని, అట్టి వాటిని వెలికితీసి వినూత్న ఆవిష్కరణ లకు ప్రోత్సాహం ఇవ్వడమే ఇంటింటా ఇన్నోవేటర్ లక్ష్యమని ఆయన అన్నారు. వివిధ రంగాల్లో చేపట్టిన నూతన ఆవిష్కరణలు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పంపించేందుకు వాట్సాప్ నెంబర్ o91 9100678543 కు పంపించాలని ఆయన తెలిపారు. ఆగస్టు 15న పరేడ్ గ్రౌండ్‌లో జరిగే వేడుకల్లో ఒక స్టాల్ ఏర్పాటు చేసి, ఇట్టి ఆవిష్కరణలు ప్రదర్శించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్. శిరీష, కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలపై కార్యాచరణ చేయాలి

### జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, జూలై 14(విజయంన్యూస్):**

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలపై కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశాన్ని పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్‌తో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవిన్యూ, పోలీస్, ఇంజనీరింగ్, ట్రాన్స్పోర్ట్ అధికారులు సమన్వయంతో రోడ్డు ప్రమాదాలపై కారణాలు విశ్లేషించి, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యాత్మక రోడ్లను, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, వేగ నియంత్రణ బోర్డులు ఏర్పాటు చేయడం, తగు జాగ్రత్తలపై కార్యాచరణ చేయాలన్నారు. కూడళ్లు, పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రుల వద్ద మార్కింగ్ చేయాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలని, స్పీడ్ బ్రేకర్లు లేనిచోట ఏర్పాట్లు చేయాలని అన్నారు. కల్వర్టులు, బ్రిడ్జిల వద్ద వైట్ కలర్ పెయింటింగ్, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఓవర్ లోడింగ్ వాహనాలు, ట్రాక్టర్లు, ఆటోలపై నిఘా పెట్టాలని, హెల్మెట్ ధరించేలా ద్విచక్ర వాహనదారులకు అవగాహన కలిగించాలని ఆయన తెలిపారు. జిల్లాలో 69 బ్లాక్ స్పాట్ లను గుర్తించి, 53 బ్లాక్ స్పాట్ లను సరిదిద్దినట్లు ఆయన అన్నారు. ప్రమాదకర ప్రదేశాల్లో నివారణకు చేపట్టాల్సిన చర్యలపై ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై నియతకాల సమీక్షలు చేపట్టాలన్నారు. జిల్లా రోడ్డు భద్రత కార్యాచరణ అభివృద్ధిపర్చాలన్నారు. ఎస్టీ ఎస్డీఎఫ్ క్రింద 2023-24 సంవత్సరానికి రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం రూ. 15 కోట్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. హైవే రోడ్లపై 20 ప్రదేశాల్లో 40 బ్లింకర్లు ఏర్పాటుకుగాను ఇప్పటివరకు 6 చోట్ల 12 బ్లింకర్ల ఏర్పాటుచేసినట్లు, మిగతా బ్లింకర్ల ఏర్పాటు వారంలోగా పూర్తి చేయాలన్నారు. కళాశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, వారిని చైతన్య పరచాలన్నారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ సంవత్సరంలో జూన్ వరకు మొత్తం 399 ప్రమాదాల కేసులు నమోదు అవగా, 130 మరణాలు సంభవించినట్లు తెలిపారు. బ్లింకర్ల వద్ద ప్రమాదాలు తగ్గుతున్నట్లు, అవసరమైన అన్నిచోట్లా ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదకర ప్రదేశాలను క్షేత్ర పరిశీలన చేసి, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన కార్యాచరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, ఆర్ అండ్ బి, పీఆర్ ఇఇ లు శ్యామ్ ప్రసాద్, కెవికె. శ్రీనివాస్, నేషనల్ హైవే పిడి దుర్గాప్రసాద్, జిల్లా రవాణాధికారి కిషన్ రావు, జిల్లా వైద్యాధికారిణి డా. బి. మాలతి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఎసిపిలు, మునిసిపల్ కమిషనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## చలో మహబూబాబాద్‌ను జయప్రదం చేయాలి

**ఏన్కూరు జూలై 14 (విజయం న్యూస్)**

లంబాడా హక్కుల సాధనకై చలో మహబూబాబాద్ మహా సభను జయప్రదం చేయాలని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ పిలుపునిచ్చారు . శుక్రవారం ఏన్కూరు లో ఎల్ హెచ్ పి ఎస్ మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రజలను విచ్ఛిన్నం చేయడానికి సన్నాహం పన్నింది. అందులో భాగంగానే 11 బీసీ కులాలను 35 లక్షల జనాభా షెడ్యూల్ తెగల్లో కలపడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి తన కుటిల ప్రయత్నానికి శ్రీకారం చుట్టింది ఈ కులాలను ఆర్థిక సామాజిక రాజకీయ వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెంది ఉన్నాయి. ఈ సమావేశాల్లో జిల్లా అధ్యక్షులు దశరథ నాయక్, జిల్లారాష్ట్ర ఉపాధ్యక్షులు పంతులు నాయక్, రాష్ట్ర కార్యదర్శి కృష్ణ నాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేశవ్ నాయక్, వైరా ఇంచార్జి లకావత్ నాగేశ్వరావు, ఏన్కూరు మండల అధ్యక్షుడు నగేష్ నాయక్ ,కల్లూరు మండల అధ్యక్షులు నందా నాయక్ సీనియర్ నాయకులు ఈశ్వర్ నాయక్, జిల్లా నాయకులు రాందాస్(నాన్కు)నాయక్ నరేష్ నాయక్, సర్పంచ్ ప్రసాద్ నాయక్, గోపి నాయక్,రవి నాయక్ వి రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ బందోబస్తు మధ్య ప్రజాభిప్రాయ సేకరణ

## శ్రీరాముని సాక్షిగా పవిత్ర గోదావరి నదీ జలాలు ఐటీసీ పీఎస్పీడీ కాలుష్య కారకాలతో అపవిత్రం

## ఐటీసీ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో ప్రశ్నించే గొంతుకుల అక్రమ అరెస్టులు

**బూర్గంపహాడ్, జూలై 14(విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో ఐటిసి పిఎస్పీడీ 3000 కోట్లతో నిర్మిస్తున్న 8 ప్లాంటు కొరకు ప్రజాభిప్రాయ సేకరణ శుక్రవారం భారీ పోలీసు బందోబస్తు నడుమ నిర్వహించారు. ఈ ప్రజా అభిప్రాయ సేకరణలో లోకల్ గా నివసిస్తున్న ప్రజలను, యువకులను, ప్రశ్నించే వారిని లోపలకి రానివ్వకుండా క్యాజువల్స్,ఎంప్లాయిస్, కాంట్రాక్టర్లు మాత్రమే లోనికి పంప్పారని స్థానికులు ఆరోపించారు. లిప్రశ్నించే వారిని ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొననియకుండా

**ముందస్తు అరెస్టులు:**

ఐటిసి పిఎస్ పిడి ఎనిమిదవ యూనిట్ విస్తరణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణలో వాస్తవాలు మాట్లాడకుండా స్థానికులకు జరిగే అన్యాయాలను ప్రశ్నిస్తామని స్థానిక పోలీసులు ద్వారా ఐటిసి పియస్ పిడి ముందస్తు అరెస్టులు చేయించిందని బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు కే వి రమణ ఆరోపించారు. ఈ సందర్భంగా అయన పత్రికా ప్రకటన విడుదల చేశారు .శుక్రవారం తెల్లవారుజామున 4:00 గంటలకు ఐటిసి పియఎస్పిడి సారపాకలో ఎనిమిదో యూనిట్ విస్తరణ కొరకై జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ నుండి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచన మేరకు స్థానిక నాయకులు పెద్ద ఎత్తున ఐటీసీ ఆకృత్యాలను వివక్షతను ప్రజల సమక్షంలో ఎండగడతారన్న ముందస్తు



దురుద్దేశంతో తన అంగ బలం,అర్థ బలంతో బీఎస్పీ నాయకులను,యువకులను ముందస్తు అక్రమ అరెస్టులు చేయించడం జరిగిందని,ఈ విధంగా అక్రమ నిర్బంధాలతో ప్రభావిత ప్రాంతాలలోని ఎదుర్కొంటున్న సమస్యలను దాచగలరా అని వారు ప్రశ్నించ్చారు.

**ఐటిసి పిఎస్పిడి పరిశ్రమ ద్వారా జల, వాయు కాలుష్యం**

ఐటిసి పిఎస్పిడి పరిశ్రమ ద్వారా ప్రభావిత ప్రాంతాల్లో సూక్ష్మ రేణువులు,వాయు కాలుష్యంతో వాతావరణంలోకి నైట్రస్ ఆక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సీసం, మీథేన్, కార్బన్లు మొదలగు విషవాయువులు, యంత్ర భాగాల శీతలీకరణ ద్వారా విడుదలైన జలాలను యదేచ్ఛగా పవిత్రమైన గోదావరి నది జలాల లో విడిచి పెట్టడం అసమాన ఉష్ణోగ్రతలు ఏర్పడి గోదావరి నీటి పిహెచ్ స్థాయిల అసమతుల్యంతో ద్రవీకరించబడిన ఆక్సిజన్ స్థాయిలు తగ్గించబడుతుంది. ఈ విధమైన కాలుష్య కారకాలతో నిండిన గోదావరి నదీ జలాలను ప్రజలు, పశుపక్షాది జీవ కోటి జాతులు జీవనాధారంగా స్వీకరించి అనారోగ్యం పాలై మృత్యువాత పడుతున్న సందర్భాలు కోకొల్లలు అని విమర్శించారు. ఈ పరిశ్రమ కారణంగా ఉద్భవించే వాయు కాలుష్యం జల కాలుష్యం, ధ్వని కాలుష్యం ప్రభావానికి లోనైన స్థానిక ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలై ఊపిరి తిత్తుల క్యాన్సర్, చర్మ క్యాన్సర్లు, రెటీనా సమస్యలు, గుండె సంబంధిత సమస్యలు, ఉబ్బసం, ఆయాసం, జీర్ణకోశ వ్యాధులు, సంభవించి జీవన్మరణ సమస్యలను ఎదుర్కొంటూ మృత్యు కోరల్లో చిక్కుకుంటున్నారు. ఈ ప్రభావం చిన్నపిల్లల మీద అధికంగా ఉంటుందని అనేక సర్వేలు చెబుతున్నాయి.

**ఐటిసి పిఎస్పీడీ యాజమాన్యం కాలుష్యం నియంత్రణ చేయడంలో విఫలం**

ఐటిసి పిఎస్పీడీ యాజమాన్యం కాలుష్యం నియంత్రణ చేయడంలో విఫలమైంది పరిశ్రమ నుండి వెలువడుతున్న విషతుల్య పదార్థాలు, ధూళి రేణువులు తదితర కాలుష్య కారకాలతో భూగర్భ జలాలు దెబ్బతిని దీర్ఘకాలికంగా ప్రభావిత ప్రాంతాల్లో మానవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారిపోయింది. ప్రభావిత ప్రాంతాల్లో కాలుష్యం కారణంగా పశువులు చూడు సమస్యను ఎదుర్కొంటూ వట్టి పోతున్నాయి. నూతన పారిశ్రామిక విధానం , పైసా వంటి గిరిజన చట్టాల ప్రకారం పరిశ్రమలో స్థానిక యువతకు ఉద్యోగ కల్పనలో విఫలమైంది. ఐటిసి పరిశ్రమలో ఆఫీసర్ స్థాయి ఉద్యోగాలలో స్థానికేతరుల నియామకాలు తద్వారా స్థానిక నిరుద్యోగులకు అన్యాయం, స్థానికేతరులకే ఐటిసి అనుబంధ చిన్న పరిశ్రమల ఏర్పాటు తద్వారా పెసా వంటి గిరిజన చట్టాలు తుంగలో తొక్కి షెడ్యూలు ప్రాంతాల్లోని విద్యావంతులకు అన్యాయం చేస్తున్నారు.

**అరకొర మౌలిక సదుపాయాల కల్పన**

పారిశ్రామిక సిఎస్ఆర్ నిధుల ద్వారా చేస్తున్న అరకొర మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్రజల భాగస్వామ్యం అంటూ ప్రజల నుండి మౌలిక సదుపాయాల నిర్మాణాల కోసం వెచ్చిస్తున్న విలువకి 20శాతం నిధులను స్థానికుల ద్వారా వసూలు చేయడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు .

**ప్రచారాలకే పరిమితమైనా ఐటీసీ**

పారిశ్రామిక సి ఎస్ ఆర్ నిధుల ద్వారా పారిశ్రామిక ప్రభావిత ప్రాంతాల్లో అరకొర పనులు చేసి పెద్ద ఎత్తున ప్రచారాలకే పరిమితమైంది.ఐటీసీ పరిశ్రమలో స్థానికులకు జరుగుతున్న అన్యాయాన్ని అభ్యుదయ వాదులు ప్రశ్నించాలి. ఐటిసి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న గొంతుకులను బలవంతంగా అణిచివేయడానికి అర్థ బలం అధికార బలాన్ని ఉపయోగించి పోలీసు వ్యవస్థ ద్వారా అక్రమ అరెస్టులు చేయించి ప్రజాభిప్రాయ సేకరణ తూతూ మంత్రంగా తన అనుయాయులతో నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండించారు. నిష్పక్షపాతంగా ప్రజల మధ్య జరగాల్సిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ఐటిసి వాటాదారులు పరిశ్రమలోని కార్మికులతో నిర్వహించడం వారి తప్పులను కాప్పిపుచ్చడమే అవుతుందని ప్రశ్నించారు. నూతన పరిశ్రమల స్థాపనతో స్థానికంగా ఉద్యోగ కల్పన, ఉపాధి అవకాశాలు మెరుగవ్వాలి. ఐటిసి పిఎస్పీడీ పరిశ్రమలో మాత్రం ఇందుకు విరుద్ధంగా జరుగుతా ఉన్నది. ఎనిమిదవ యూనిట్ విస్తరణలో నైన ఐటిసి పిఎస్పిడి ప్రభావిత ప్రాంతంలో 100 పడకలతో కూడిన కార్పోరేట్ స్థాయిలో ప్రమాణాలతో కూడిన వైద్యశాల ఏర్పరచి స్థానికులు కార్మికులు అందరికీ శస్త్ర చికిత్సలతో కూడిన అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించాలి. ఐ టి సి పాఠశాల యందు ఎటువంటి నియమ నిబంధనలు లేకుండా స్థానికులు,కార్మికుల పిల్లలకు అందరికీ విద్యావకాశాలు కల్పించాలి.కాంట్రాక్టుల్లో స్థానిక యువతకు తగు నైపుణ్యాలలో శిక్షణ ఇప్పించి కాంట్రాక్టర్లుగా అవకాశం కల్పించాలి ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక వసతులు ఏర్పరచాలి తద్వారా ప్రభావిత ప్రాంతాల్లో కొంతమేర న్యాయం జరిగినట్టు ఉంటుంది లేదంటే జరుగుతున్న అన్యాయాన్ని గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టుల్లో న్యాయం కోసం పోరాడతామని అన్నారు..

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం చేయండి

## అధికారులతో సమీక్ష సమావేశంలో అధికారులకు సూచించిన కలెక్టర్

**ఖమ్మం, జులై,14 (విజయం న్యూస్):**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో అట్రాసిటీ కేసుల పురోగతిపై ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, వైరా, కల్లూరు సబ్ డివిజన్ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంటరానితనం, మూఢ నమ్మకాలు, అట్రాసిటీలపై చర్చకు కమిటీ సమావేశం ఒక మంచి వేదిక అని అన్నారు. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోపు చార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు వీలుగా పకడ్బందీగా దర్యాప్తు జరిపి పూర్తి ఆధారాలను సేకరించి సకాలంలో చార్జ్ షీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. సామాజిక బహిష్కరణలు విధిస్తూ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందే విధంగా చూడాలన్నారు. పెండిరగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు, తద్వారా సమస్యలు జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కమిటీలోని అనధికార సభ్యులు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని, క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు. ప్రతీ నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించేలా చూడాలని, ఇట్టి కార్యక్రమానికి తహసీల్దార్, ఎస్హెచ్ఓలు హాజరవ్వాలని ఆయన అన్నారు. 2017 నుండి ఇప్పటి వరకు 594 మంది బాధితులకు రూ. 8,80,11,250ల పరిహారం మంజూరు చేసినట్లు, ఇందులో 174 మంది ఎస్టీ, 420 మంది ఎస్సి బాధితులు ఉన్నట్లు ఆయన అన్నారు. పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో



ఖమ్మం టౌన్ సబ్ డివిజన్ పరిధిలో 9, ఖమ్మం రూరల్ పరిధిలో 7, వైరా పరిధిలో 5, కల్లూరు సబ్ డివిజన్ పరిధిలో 9, మొత్తంగా 30 కేసులు వివిధ దశలలలో విచారణలో ఉన్నాయన్నారు. అంతకు ముందు భీ.అర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్ జిల్లా రెవిన్యూ అధికారిణి శిరీష, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, డీటీడబ్ల్యూఓ కృష్ణా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ మాలతీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వర్లు, కల్లూరు ఆర్డీవో సూర్యనారాయణ, ఏసీపీలు ప్రసన్నకుమార్, గణేష్, బస్వా రెడ్డి, రెహ్మాన్, రామానుజం, అధికారులు, విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జి.వీరభద్రం, జే.దాస్ మహారాజ్, టి.అంజయ్య, కె. రాంబాబు, ఏ.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో 24 గంటల కరెంట్ ఇస్తున్నారా..?

- సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర
- కాంగ్రెస్ పాలన రాష్ట్రాలలో 24 గంటల కరెంటు ఇస్తే తన పదవికి రాజీనామా చేస్తా..
- పూర్వం కరెంటు లేక రైతులు పడ్డ బాధలను కళ్లకు కట్టినట్లు చూపించి వినూతన నిరసన
- తల్లాడ ప్రధాన రహదారిలో ర్యాలీ నిరసన కార్యక్రమం



**తల్లాడ జూలై14 (విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి రైతులకు ఇరవై నాలుగంటల కరెంటు అవసరం లేదు, కేవలం మూడు గంటల కరెంటు ఇస్తే సరిపోతుందని చేసిన వ్యాఖ్యలపై సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మండిపడుతూ సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని తల్లాడ మండల కేంద్రంలో వినూత్న రీతిలో నిరశన కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ రైతాంగానికి తక్షణం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు. ఈ క్రమంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నాడు కాంగ్రెస్ పాలనలో రైతాంగం ఎదుర్కున్న సాగునీళు కొరత ఎరువుల కొరత కరెంటు సమస్యల గురించి కండ్లకు కట్టేవిధంగా అర్థమయ్యేలా ఓ ట్రాక్టర్‌పై ఒకవైపు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ మరోవైపు కాంగ్రెస్ దిష్టిబొమ్మను ఏర్పాటు చేశారు. అంతే కాకుండా నాడు కరెంటు కోతల వల్ల కరెంటు కోసం రాత్రి సమయాల్లో సైతం రైతులు పొలాల్లో గట్లపై ఏవిధంగా ఎదురుచూశారో పంట పొలాల్లో గుడిసెల్లో రాత్రి కరెంటు కష్టాలను ప్రతిబింబించేలా పంట పొలాల దగ్గర రైతు గుడిసె,లాంతరు లైటు, మంచాలు వేసుకొని రైతులు కరెంటు కోసం వేచి చూస్తున్నట్లు ట్రాక్టర్ పై గుడిసెను, ఆయిల్ ఇంజన్లు ఏర్పాటు చేసి రైతులు, బి.ఆర్.యస్ కార్యకర్తలు, నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో నారాయణపురం గ్రామం నుండి తల్లాడ ఎం.డి.ఓ కార్యాలయం రోడ్డు వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల. వెంకటశేషగిరిరావు, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్,వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, వివిధ గ్రామాల సర్పంచులు జొన్నలగడ్డ. కిరణ్ బాబు, శీలం కోటరెడ్డి, పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్, సొసైటీ డైరెక్టర్లు కంపాటి జమలయ్య, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, రేగళ్ల సత్యం, ఉపసర్పంచ్లు గుండ్ల వెంకటి, వజ్రల రామిరెడ్డి,బి. ఆర్. యస్ మండల నాయకులు గుండ్ల. నాగయ్య,దగ్గుల శ్రీనివాసరెడ్డి, బద్ధం కోటిరెడ్డి, దిరిసాల దాసురావు,ఎంపీటీసీ చల్లా తిరుమల దేవి, ఆదూరి వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా మండల అధ్యక్షులు దూపాటి నరేష్ రాజు, మండల యూత్ అధ్యక్షులు శీలం శ్రీనివాస రెడ్డి, ప్రధాన కార్యదర్శి కంపాటి శశి కుమార్, మాజీ ఎంపీపీ కాంపెల్లి రాము, జడ్పీటీసీ ముకర ప్రసాద్, మోదుగు ఆశీర్వాదం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు, యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.





# వేదిక ఒక్కటే నిరసనలు వేరు

- ఒకరు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా
- మరొకరు తమ పొట్టకూటి కోసం న్యాయమైన డిమాండ్ల నెరవేరుటకు సమ్మె
- ఒకే వేదికలో వేరువేరు నినాదాలు

**తల్లాడ జూలై14 (విజయం న్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని ప్రధాన కూడలిలో శుక్రవారం నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ మహాధర్నా,గత వారం రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి పంచాయతీ కార్మికుల సమ్మెకు ఒకే వేదిక అయింది. ఒకవైపు కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతుల కరెంటు గురించి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య తల్లాడ టిఆర్ఎస్ పార్టీ మండల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం తెలిపారు. అనంతరం ధర్నా నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అదేవిధంగా పంచాయతీ కార్మికులు తమ డిమాండ్ల పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఒకే వేదిక వద్ద రెండు వేరువేరు నినాదాలు వినిపించాయి.

## ఈటెల రాజేందర్‌ను కలిసిన బీజేపీ నేతలు

**తల్లాడ జూలై14 (విజయం న్యూస్)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ని వారి స్వగృహంలో ఖమ్మం జిల్లా బిజెపి నేతలు వైరా అసెంబ్లీ నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, వైరా అసెంబ్లీ బిజెపి నేత బీపీ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుద్దుకూరి కార్తీక్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మహబూబాబాద్ సభను జయప్రదం చేయండి

**లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్**

**తల్లాడ జూలై14 (విజయం న్యూస్)**

ఎస్టీల హక్కుల సాధనకై చలో మహబూబాబాద్ మహా సభను గిరిజనప్రజలు మేధావులు జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్ పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రజలను విచ్ఛిన్నం చేయడానికి సన్నాహం పన్నింది. అందులో భాగంగానే 11 బీసీ కులాలను 35 లక్షల జనాభా షెడ్యూల్ తెగల్లో కలపడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి తన కుటిల ప్రయత్నానికి శ్రీకారం చుట్టింది, ఈ కులాలను ఆర్థిక సామాజిక రాజకీయ వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెంది ఉన్నాయి. ఈ కులాలను ఎస్టీ జాబితాలు చేసినట్లయితే గిరిజన ప్రజల మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నది, అందుకే నంగారవేరి లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ టి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వ్యతిరేకించాలని తీర్మానించడం చేసామని అన్నారు. ఈ క్రింది డిమాండ్ల సాధనకు కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతులు నాయక్, రాష్ట్ర కార్యదర్శి కృష్ణ నాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేశవ్ నాయక్, వైరా ఇంచార్జ్ లకావత్ నాగేశ్వరావు, కల్లూరు మండల అధ్యక్షులు నందా నాయక్ సీనియర్ నాయకులు ఈశ్వర్ నాయక్, జిల్లా నాయకులు రాందాస్(నాన్కు)నాయక్ నరేష్ నాయక్, సర్పంచ్ ప్రసాద్ నాయక్, గోపి నాయక్, రవి నాయక్ వి రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

**చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలి**

**ఏన్కూరు జూలై 14 (విజయం న్యూస్)**

గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి, ఇతర చట్టబద్ధహక్కులు, కల్పించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య, జిల్లా నాయకులు ఎస్.కె లాల్ మియా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జులై 6 నుండి జరుగుతున్న గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల నిరవధిక సమ్మెను జయప్రదం కొనసాగించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సుమారు 50 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులకు వారి శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా లాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కూడా అమలు కావడం లేదని అన్నారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలి, సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకాన్ని ఐదు లక్షలకు పెంచాలి, వయస్సు మీరిందనే సాకుతో కార్మికులను మార్చితే ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ గా 5 లక్షలు ఇవ్వాలని తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కే వెంకటేశ్వర్లు, బిక్షమయ్య, నాగరాజు, ముత్యాలరావు, రాములు, గాంధీ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ రైట్

## విలేకర్ల సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి

**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)**
భరత దేశంలోనే, మొదటి సారిగా ఉచిత విద్యుత్ 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇచ్చిన ఘనత, కాంగ్రెస్ పార్టీదని, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి, గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఉచిత విద్యుత్ మీద మాట్లాడే అర్హత బి ఆర్ ఎస్ పార్టీ కి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి రైతు పక్షపాతి అని, ఆనాడు డాక్టర్ వై ఎస్ రాజ శేఖర్ రెడ్డి ఏక కాలంలో రైతులకు ఋణ మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అన్నారు. రైతులకు చాలా రకాల సబ్సిడీలు ఇచ్చి, కాంగ్రెస్ రైతును రాజును



చేసిందన్నారు.ఆనాడు చంద్రబాబు ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జిల పెంపుదలను, విద్యుత్ కోతలను నిరసిస్తూ, ఆనాడు వైఎస్ నిరాహార దీక్షకు దిగితే, చంద్రబాబు దగ్గర రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కి సలహాదారుగా ఏమి మాట్లాడకుండా ఉండి, ఈ రోజు మా నాయకులు రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించటం తెలంగాణ సమాజం గమనిస్తుందన్నారు. ఆనాడు బషీర్ బాగ్ లో రైతులపై కాల్పులు జరుపుతుంటే, మీరు డిప్యూటీ స్పీకర్గా ఉన్న కెసిఆర్ ఏమి చేసారన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్స్ లో లైన్ క్లియర్ రిజిస్టర్స్ ను పరిశీలిస్తే, మీరు 10, 11 గంటలు కూడా విద్యుత్ ఇవ్వడం లేదని చాలా చోట్ల రికార్డ్ లే తెలియజేస్తున్నాయన్నారు. సెప్టెంబర్, 17 న కాంగ్రెస్ పార్టీ ప్రకటించబోవు మేనిఫెస్టో లో రైతులకు ఉచిత విద్యుత్ అంశం ఉంటుందని, రేవంత్ రెడ్డి తెలియజేసారన్నారు. ఇది బి ఆర్ ఎస్ చేస్తున్న అనవసర రాద్ధాంతం అని, ఈ ద్యాస పాలన మీద, ప్రజా సంక్షేమం మీద పెడితే బాగుంటుందన్నారు. ప్రెస్ మీట్లో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధులు సంకెపల్లి సుధీర్ రెడ్డి, మేడం బాల కృష్ణ, వెంకట రమణ, మీడియా కో ఆర్డినేటర్ వచన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రవికుమార్ను పరామర్శించిన ఎస్సై

- చీమలపాడు బాధితుడి కుటుంబాన్ని భరోసా..
- నేనున్నాను.. అధైర్యపడకు..
- కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు..

**కారేపల్లి, జూలై 14(విజయం న్యూస్)**
చీమలపాడు ఘటనలో ఒక కాలు పోగొట్టుకుని మరో కాలుకి ప్లాస్టిక్ సర్జరీ చేయించుకొని ఇంటి వద్ద చికిత్స తీసుకుంటున్న బాధితుడిను కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు శుక్రవారం మండల పరిధిలోని వెంకటియ్య తండా గ్రామంలో వారి ఇంటికి వెళ్లి రవికుమార్ కు అన్ని విధాలా తోడుంటానని మనోధైర్యాన్ని కల్పించి, వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. రవికుమార్ కోల్పోయిన కాలుకు జర్మనీ కాలు ఏర్పాటు చేసి త్వరలోనే మనలో ఒకడిగా తిరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని సూచించారు. బాధితుడి పిల్లలకు చదువు విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారికి కావలసిన పాఠ్యపుస్తకాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నారు. రవికుమార్ త్వరగా కోలుకోవాలని, కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. బాధితుడు రవికుమార్కు నేనున్నాను.. అధైర్యపడద్దని భరోసా కల్పించారు. రవికుమార్ ను పరామర్శించిన ఎస్సై రామారావు వెంట లంబాడిల ఐక్య వేదిక "లైవ్" జిల్లా ఇన్చార్జ్ బాలు నాయక్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## చంద్రయాన్-3 ప్రయోగాన్ని వీక్షించిన విద్యార్థులు

**ఏన్కూరు. జూలై 14 (విజయం న్యూస్)**
మండల పరిధిలోని తిమ్మారావుపేట హై స్కూల్ విద్యార్థులతో పాటు పలు పాఠశాలల విద్యార్థులు మండల ప్రజలు శుక్రవారం చంద్రయాన్ -3 ప్రయోగాన్ని ఆసక్తిగా వీక్షించారు. ఈ అద్భుత ఘట్టాన్ని టీవీల్లో పెద్ద ఎత్తున విద్యార్థులు, ప్రజలు వీక్షించారు. జయహో చంద్రయాన్ అంటూ ఆనందోత్సాలు వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు శుభాకాంక్షలు తెలిపారు. శాస్త్రవేత్తల కృషి, అంకిత భావానికి నిదర్శనం అని కొనియాడారు. చరిత్రలో గర్వించదగ్గరోజని అన్నారు.

# చదువు ద్వారానే ఉన్నత శిఖరాలు

### పేద విద్యార్థులకు 2 లక్షల విలువైన బ్యాగులు, పుస్తకాలు వితరణ
### మానవత్వం చాటుకున్న బొడ్డు సత్యనారాయణ
### బొడ్డు సత్యనారాయణను సన్మానించిన ఎంఈఓ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు

**ఖమ్మం, జూలై 14(విజయం న్యూస్):**
చదువు ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని బొడ్డు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం రఘునాధపాలెం మండలం దానవాయిగూడెం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి లకు చెందిన 170 మంది విద్యార్థులకు రెండు లక్షల రూపాయల విలువగల స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, టై, బెల్టులు, పలకలను అదే గ్రామానికి చెందిన బొడ్డు సత్యనారాయణ వితరణగా అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ.. జీవితాలను మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉందని విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలకు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బొడ్డు సత్యనారాయణను ఎంఈఓ ఎం



శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా టీవీ రమణ తన తండ్రి జంగయ్య జ్ఞాపకార్థం స్మార్ట్ టీవీని, దోమల రవి సౌండ్ సిస్టంను, టీచర్ వెంకటలక్ష్మి తన తండ్రి జ్ఞాపకార్థం ప్రింటర్ ను పాఠశాలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లలిత రాణి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ నాగమణి, మండల విద్యాశాఖాధికారి ఎం శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్రమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బచ్చలికూరి ఆంధ్రబాబు పరామర్శించిన రాయల

**(నేలకొండపల్లి-విజయం న్యూస్)**
ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందు తున్న నేలకొండపల్లి మండల కోరుట్లగూడెం గ్రామానికి చెందిన బచ్చలికూరి ఆంధ్రబాబుని టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకెన వాసు,పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, జిల్లా ఎన్ఎస్యుఐ ఉపాధ్యక్షులు గుగులోతు మోహన్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో చిన్నారి మృతి

**ఏన్కూరు జూలై 14 (విజయం న్యూస్)**
ఆటో కింద పడి చిన్నారి మృతి చెందిన విషాద సంఘటన మండల కేంద్రమైన ఏన్కూరు లో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం జంగాల బజారు చెందిన ఆటో డ్రైవర్ రోజువారీగా రాతేండి సామాన్లు అమ్ముకొని వస్తుండగా తన ఇంటి సమీపంలోని దుగ్గిరాల నరసింహారావు ఇంటి ఎదురుగా రోడ్డుపై ఆపి, ఆటో సౌండ్ బాక్స్ రిపేర్ చేశాడు. అంతలోనే రోడ్డు పక్కన ఉన్న దుగ్గిరాల నరసింహారావు కుమార్తె యోక్షశ్రీ 14 నెలల చిన్నారి పాకుతూ, ఆటో కింద ఉన్న కూల్ డ్రింక్ మూత కోసం వెళ్ళింది. గమనించిన ఆటో డ్రైవర్ ఒకసారిగా స్టార్ట్ చేసి ముందుకెళ్లగా ఆటో చిన్నారి పైనుంచి పోయింది. ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లగా మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.తల్లిదండ్రులు నరసింహారావు, మానస కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.





## పాలేపల్లిలో శ్రీ కంఠమహేశ్వర స్వామి గుడి పనులను పరిశీలించిన రాయల

**(ఖమ్మం రూరల్-విజయం న్యూస్)**
పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి-సురమాంబదేవిల గుడి నిర్మాణ పనులను టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పరిశీలించారు. ఖమ్మం రూరల్ మండలంలో శుక్రవారం పర్యటించిన రాయల నాగేశ్వరరావు గ్రామస్థుల కోరిక మేరకు కంఠమహేశ్వరుడి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయం అందిస్తానని హామీనిచ్చారు.

## బత్తుల ప్రసాద్ను పరామర్శించిన రాయల

ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న బత్తుల ప్రసాద్ ని టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ వీరారెడ్డి, సేవదళ్ పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడు బచ్చలకూర నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి అంజని, యడవల్లి నాగరాజు తదితరులు హాజరైయ్యారు.

# తెలంగాణలో కిలాడీ రాజకీయ క్రీడా మొదలైంది..

(మొదటిపేజీ తరువాయి..)

సేవా-సుపరిపాలన సభ 29న ఖమ్మంలో జరగబోతుందని, ఈ సభకు జాతీయ స్థాయి నాయకత్వం హాజరవుతుందని తెలిపారు. అందుకు సంబంధించిన రూట్ మ్యాఫ్, హాజరైయ్యే ముఖ్య నాయకులు వివరాలను అతి కొద్ది రోజుల్లోనే మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తామన్నారు. ఆ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు సంభవిస్తాయని, రాబోయే ఎన్నికలకు ఆ మీటింగ్ నాంధి కాబోతుందని, బీజేపీ గెలుపుకు మార్గం చూపించబోతున్నారని అన్నారు. ఐరాసా నేతృత్వంలో జరగబోయే సమావేశానికి కిషన్ రెడ్డికి ఆహ్వానం రావడం సంతోషంగా ఉందని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. 1993 జులై లో అమెరికా లో జరిగిన సమావేశానికి మోడీ వెళ్లారని, రెండుసార్లు జరిగిన సమావేశానికి ఇద్దరు మేధావులు వెళ్లడం బీజేపీ విజయానికి, ఆ పార్టీ నాయకత్వ బలం అనిచెప్పడానికి సంతోషిస్తున్నామన్నారు. తెలంగాణలో కిలాడి రాజకీయ క్రీడా మొదలైందని, కిలాడి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కిలాడి రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. పిట్టలదొర మాటలతో ప్రజలని గాలికి వదిలేశారని, బంగారుతెలంగాణ పేరు తో ఓట్ల రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెరవెనుక, తెరముందు రాజకీయాలు చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను ముందు పెట్టి బీజేపీ ని బధనం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పార్టీగా,స్కామ్ లేని,స్కీం ఉన్న పార్టీగా బీజేపీ ఉందన్నారు. బీజేపీ పై విషం కక్కుతున్నారని, అసలు రాష్ట్రంలో కోర్టులకు విలువ లేదన్నారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలు ఎలా నిలబెట్టుకోవాలో తేల్చుకోలేక చస్తున్నారని, తెలంగాణను ఏం బాగు చేస్తారని విమ్మర్శించారు. రాష్ట్రంలో రైతు రుణ మాఫీ ఊసే లేదని,బ్యాంకర్లు అకౌంట్ లన్నీ ఫ్రీజ్ చేస్తున్నారని అన్నారు. నకిలీ విత్తనాలపై పర్యవేక్షణ లేదని, దళిత బంద్ లేనే లేదని, బీఆర్ఎస్ దళిత బంద్‌ఓ మాత్రమే అమలవుతుందన్నారు. ఎరువులకు కేంద్రం రాయితీ ఇస్తున్నా అది ప్రజలకు తెలివనీయకుండా కుట్ర చేస్తున్నారని, ముద్ర లోన్లు లేవని, జిలా మంత్రి మాటలకు చేతలకు పొంతన లేదన్నారు. మీ సొంత ఆస్తి కాదు కదా, కార్మికులను రెగ్యులర్ చేయరని అన్నారు. కేసీఆర్ కిట్లు తో మసి పూసి మారేడు కాయ చేస్తున్నారని ఆరోపించారు. గంజాయి కి పెట్టింది పేరుగా ఖమ్మం పర్సకాష్ఠ కు చేరిందన్నారు. ప్రజలు రాత్రి బయటకు రావడానికి భయపడుతున్నారని ఆరోపించారు. ఎటిఎం లాగా గంజాయి పాయింట్లు ఉన్నాయని, నియంత్రణ లేకపోవడం వల్ల యువకులు పాడవుతున్నారని ఆరోపించారు. గంజాయి గుండాలను బీఆర్ఎస్ వాళ్లే పెంచి పోషిస్తున్నారని, దానికి పోలీసులు సపోర్టు చేస్తున్నారని ఆరోపించారు. ఇసుక మాఫియా కొనసాగుతుందని, పోలీసులు ప్రజల పక్షాన ఉండాల్సింది పాలకులకు వంత పాడుతున్నారని విమ్మర్శించారు. ఖమ్మంలో క్రైమ్ విచ్చలవిడి అయిపోయిందని, మొన్న జరిగిన పవన్ సాయి హత్య కేసులో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా గంజాయిని జిల్లా నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. పోలీసులకు చేతకాకపోతే మేమే చెక్ పోస్టులు పెట్టుకింటామని అన్నారు. 6 నెలలుగా విన్నవించినా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. రేపు 16 నా సామూహిక వనభోజనాలు గా రాష్ట్ర వ్యాపితంగా ఆత్మీయ కలయిక నిర్వహిస్తున్నామన్నారు. డబుల్ బెడ్రూం,రేషన్ కార్డు,బీఆర్ఎస్ ఇవ్వని మోసలపై త్వరలో కార్యక్రమం తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యానారాయణ, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండపల్లి శ్రీదర్ రెడ్డి, ప్రధానకార్యదర్శులు నున్నా రవి, శ్యామ్ రాథోడ్ తదితరులు హాజరైయ్యారు.

# జిల్లా ప్రజలకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి..)



దీంతో ప్రజలందరు భయాందోళకు గురైయ్యారు. వారం పది రోజుల పాటు మంచినీళ్లు రాకపోతే ఎలా అంటూ సందేహాలను వ్యక్తం చేశారు. దీంతో విజయం పత్రిక వరస కథనాలు ప్రచురితం చేసింది. ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని, నాగార్జున సాగర్ నుంచి తాగునీటి కోసం జలాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరింది. ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా పాలేరు జలాశయంకు వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీంతో స్పందించిన ఎన్ఎస్పీ అధికారులు సమస్యను సీఎం కేసీఆర్ ద్రుష్టికి తీసుకెళ్లారు. నాగార్జున సాగర్ నుంచి నీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించడంతో గత రెండు రోజుల క్రితం నాగార్జున సాగర్ నుంచి పాలేరు జలాశయం వరకు మొదటి జోన్ ద్వారా నీటిని విడుదల చేశారు. కాగా శుక్రవారం తెల్లవారుజామన క్రిష్ణమ్మ నీళ్లు పాలేరు జలాశయంకు వచ్చి చేరాయి. నాగార్జున సాగర్ నుంచి 4,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, పాలేరు జలాశయంకు 2600 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నాయి. దీంతో గంటగంటకు పెరుగుతున్న పాలేరు జలాశయం నీటిమట్టం.. 9అడుగుల నుంచి 13 అడుగలకు చేరింది. ఒక్కరోజులోనే 4అడుగుల నీటిమట్టం పెరగడం గమనర్హం. అయితే నాగార్జున సాగర్ నుంచి మరో రెండు రోజుల పాటు నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో పాలేరు జలాశయం రెండు రోజుల పాటు ఇన్ల్ ఫ్లో కొనసాగనుంది. ఫలితంగా పాలేరు జలాశయం నీటిమట్టం 18 అడుగులకు చేరే అవకాశం ఉంది. దీంతో ఈ సమాచారం తెలుసుకున్న రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల క్రుష్టిని అభినందిస్తున్నారు.

### పాలేరు జలాశయంను పరిశీలించిన ఎన్ఎస్పీ సీఈ

నాగార్జున సాగర్ నుంచి పాలేరు జలాశయంకు తాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేయడంతో శుక్రవారం తెల్లవారుజామున నీరువచ్చి చేరాయి. దీంతో ఎన్ఎస్పీ సీఈ శంకర్ నాయక్, ఈఈ ఎం.వెంకటేశ్వర్లు, మానేటరింగ్ ఈ అననీయా, డీఈ మధు, జేఈలు రామక్రిష్ణ, అక్రమ్, విక్రమ్ పాలేరు జలాశయంను పరిశీలించారు. ముందుగా నాయకన్ గూడెం గ్రామంలోని నాగార్జున సాగర్ కాలువ ఇన్ల్ ఫ్లో రేగ్యూలేటర్ వద్ద నీటి ప్రవవాహన్ని పరిశీలించారు. ఎన్నిక్యూసెక్కుల నీరు వస్తుందని వివరాలను ఈఈ వెంకటేశ్వర్లు వివరించారు. అనంతరం పాలేరు జలాశయం, పాలేరు పాత కాలువ, రెండవ జోన్ కాలువను పరిశీలించారు. ఆవుట్ ఫాల్ గేట్లను పరిశీలించారు. పాతకాలువ వద్ద మరమ్మత్తులకు చేస్తున్న పనులను పరిశీలించారు. వివరాలు అడిగారు. త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పాలేరు నియోజకవర్గంలో జరుగుతున్న సీతారామప్రాజెక్టు పనులను ఆయన పరిశీలించారు. ఆ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అడ్డంకులున్నాయా..? ఉంటే త్వరగా పరిష్కరించుకోవాలని సూచించారు.

### తాగునీటి అవసరాలకు మాత్రమే నీటిని విడుదల చేశాం : సీఈ

పాలేరు జలాశయంలో నీటిమట్టం తగ్గిపోవడంతో తాగునీటికి ఇబ్బందులు వస్తున్నాయనే ఆలోచనతో సీఎం కేసీఆర్ తో చర్చించి తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మాత్రమే నాగార్జున సాగర్ నుంచి నీటిని విడుదల చేశామని, వాటి కోసం మాత్రమే వినియోగిస్తామని ఎన్ఎస్పీ సీఈ శంకర్ నాయక్ తెలిపారు. పాలేరు జలాశయంను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పాలేరు జలాశయం చాలా సంవత్సరాల తరువాత తగ్గుముఖం పట్టింది. అందుకు కారణం తీవ్ర వర్షాభావ పరిస్థితులు, ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు కురవకపోవడం, పాలేరు జలాశయం ఎగువన చెక్ డ్యామ్ లను కట్టేసి ఎక్కడ నీళ్లను అక్కడ నిలిపివేయడం ఫలితంగా పాలేరు జలాశయంకు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. తద్వారా తగునీటి ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని భావించి నాగార్జున సాగర్ నుంచి నీటిని విడుదల చేస్తున్నాము. రైతులేవ్వరు నీళ్లు వస్తున్నాయని ఆశపడి పంటలను సాగు చేయొద్దు.. వర్షాలు వచ్చే వరకు వేచి చూడాల్సిందేనని తెల్చి చెప్పారు. అలాగే మండల, నియోజకవర్గ అధికారులకు కూడా ఆదేశాలిస్తున్నట్లు తెలిపారు. పాలేరు జలాశయం నీటిని తాగునీటికి మాత్రమే ఉపయోగించాలని, వర్షాలు వచ్చినప్పుడు సాగునీటి గురించి ఆలోచిద్దామని అన్నారు. నాగార్జున సాగర్ నుంచి నీళ్లు రావడం వల్ల మరో ఆరు నెలల వరకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు ఉండవన్నారు.

# రాష్ట్రపతి భవన్ సందర్శన

(మొదటిపేజీ తరువాయి..)

### సమస్యలపై నామకు వినతి

ఈ సందర్భంగా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు , దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వ రరావు, అశ్వారావుపేట మండల పార్టీ అధ్యక్షులు బండి పుల్లారావు, ములకలపల్లి మండల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు తదితరులు నామను కలసి తమ ప్రాంత సమస్యలపై వినతి పత్రం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మా నించారు. సమస్యలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసికెళ్ళి పరిష్కరిస్తానని నామ ప్రజా ప్రతినిధులకు స్పష్టం చేశారు.

### చారిత్రక ప్రదేశాల సందర్శన

తొలి రోజైన శుక్రవారం ప్రజా ప్రతినిధులంతా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో న్యూఢిల్లోని పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించి, పలు ఆసక్తికర మైన విషయాలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి భవన్, రాష్ట్రపతి భవన్ లోని మ్యూజియం, పార్లమెంట్, లైబ్రరీ, లోటస్ టెంపుల్, కాళికామాత గుడి, తదితర చారిత్రక ప్రదేశాలను చూశారు.ఎంపీ నామ నాగేశ్వరరావు నేతృత్వంలో పార్లమెంట్ లైబ్రరీ ని సందర్శించి, ఎన్నో ఆసక్తి కరమైన అంశాలను తెలుసుకున్నారు. ఎంపీ నామ వారికి దగ్గరుండి , పార్లమెంట్ వ్యవహారాలకు సంబంధించి, ప్రజా ప్రతినిధులకు వివరించారు.

ఈ విజ్ఞాన యాత్రలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు (పాల్వంచ), సొసైటీ అధ్యక్షులు మండే వీర హన్మంతరావు, అన్నపురెడ్డిపల్లి అశ్వారావుపేట, దమ్మపేట, పాల్వంచ , చంద్రుగొండ, లక్ష్మీదేవిపల్లి, ములకలపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, బండి పుల్లారావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, పూసల విశ్వనాథం,మల్లెల శ్రీరామ్మూర్తి, మంతపురి రాజుగౌడ్, దారా వెంకటేశ్వరరావు, కొట్టి వెంకటేశ్వరరావు, మోరంపూడి అప్పారావు, జెడ్పీటీసీలు పైడి వెంకటేశ్వరరావు(దమ్మపేట ), బరపాటి వాసుదేవరావు (పాల్వంచ) , భరత లాలమ్మ, భరత రాంబాబు, భరత లాస్యశ్రీ (అన్నపురెడ్డిపల్లి) , జెడ్పీ కో ఆప్షన్ సయ్యద్ రసూల్, ఎంపీపీ లు జల్లేపల్లి శ్రీరామ్మూర్తి( అశ్వారావుపేట), మేడి సరస్వతి (పాల్వంచ), మట్ల నాగమణి(ములకలపల్లి, భూక్యా సోన (లక్ష్మీదేవిపల్లి), భూక్యా బాలాజీ, పాయం లలిత, సున్నం ప్రసాద్ (అన్నపురెడ్డిపల్లి) , సోయం ప్రసాద్ (దమ్మపేట), కొత్తగూడెంకు చెందిన పాటిబండ్ల వీరవర ప్రసాద్ విజ్ఞాన యాత్రలో ఉన్నారు.



# అధైర్య పడొద్దు అండగా ఉంటా..

(మొదటిపేజీ తరువాయి..)

నాయకులు భూక్యా లక్ష్మణ్, హట్కర్ శంకర్, ఇస్లావత్ సామ్య, జరుపుల కుమార్, అజ్మీర భీముడు, జలపుల కాంతి ,జరుపుల రాజేష్, ఇస్లావత్ ప్రసాద్ ,జరుపుల రమేష్, హట్కర్ సామ్య, జరపల హరియా, జరుపుల సక్రు తదితరులు పాల్గొన్నారు.

### జెండా ఎత్తి అభిమాని మొక్కు తీర్చిన కోరం

ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన ఎస్కే.అక్బర్ గారి స్వగృహంలో నిర్వహించిన జెండాపండుగ కార్యక్రమానికి తన ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య కార్యక్రమంలో పాల్గొని జెండా ఎత్తి అభిమాని కోరిక తీర్చారు. ఈ కార్యక్రమంలో వారివెంట ఎంపీటీసీ మండల రాము,సర్పంచులు పాయం స్వాతి,కల్తి పద్మ, నాయకులు మడుగు సాంబమూర్తి ,బోళ్ళసూర్యం, చిల్లా శ్రీనివాస్,ఆముదాల ప్రసాద్, బి.వెంకన్న, బానోత్ శారద, బొల్లిరాజు, మోహమూద్, రావూరి సతీష్,ప్రసన్న కుమార్ యాదవ్,పాయం ఆంజనేయులు,బల్లెం సాలోమోన్,శేఖర్,పండు తదితరులు పాల్గొన్నారు.

# నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లిన చంద్రయాన్-3.

## అత్యంత శక్తిమంతమైన రాకెట్ జాబిల్లి దగ్గరకు ప్రయోగాత్మకంగా పంపిన ఇస్రో.
## 24 రోజులు పుడమి చుట్టూ తిరుగుతు.. ఆ తర్వాత క్రమంగా కక్ష్యలోకి..
## చంద్రయాన్ 3 రాకెట్ స్పేర్ పార్ట్స్ హైదరాబాద్‌లో తయారీ అభినందనీయం.

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఇస్రో చైర్మన్, శాస్త్రవేత్తలు, ఇతర సాంకేతిక సిబ్బందిని అభినందిస్తూ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. జాబిల్లిపై అన్వేషణ కోసం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఐఎస్ఆర్వో) అత్యంత ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3 ప్రయోగాన్ని శుక్రవారం చేపట్టింది. ఈ మధ్యాహ్నం 2.35 గంటలకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని షార్ రెండో ప్రయోగ వేదిక నుంచి ఎల్వీఎం-3 ఎం4 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ల్యాండర్, రోవర్, ప్రొపల్షన్ మాడ్యూల్ తో కూడిన చంద్రయాన్-3 యాత్రలో భాగంగా ఈ అత్యంత శక్తిమంతమైన రాకెట్ జాబిల్లి దగ్గరకు ప్రయోగాత్మకంగా ప్రయోగించబడింది. ఈ రాకెట్



చంద్రయాన్-3 ని భూమి చుట్టూ ఉన్న 170%ఇ%36,500 కిలోమీటర్ల దీర్ఘ వృత్తాకార కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టనుంది. 24 రోజులు పుడమి చుట్టూ తిరుగుతు ఆ తర్వాత క్రమంగా దీని కక్ష్యను పెంచుతూ చంద్రుడి దిశగా ప్రయాణించే కక్ష్యలోకి చేరుస్తారు. పలు ప్రక్రియల తరవాత అంతిమంగా చంద్రుడి చుట్టూ 100 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న కక్ష్యలోకి దీన్ని ప్రవేశపెట్టారు. ఆగస్టు 23 లేదా 24న ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్, రోవర్తో కూడిన మాడ్యూల్ విడిపోయి చంద్రుడి దక్షిణ ధ్రువానికి చేరువలో సుమారు 70 డిగ్రీల దక్షిణ అక్షాంశం దగ్గర దిగనుందని ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఎల్వీఎం3-ఎం4 చంద్రయాన్-3 ను ఇస్రో విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్, శాస్త్రవేత్తలు, ఇతర సాంకేతిక సిబ్బందిని అభినందిస్తూ వారికి శు భాకాంక్షలు తెలిపారు. చంద్రయాన్ 3 విజయవంతం కావడం ద్వారా భారత అంతరిక్ష పరిశోధన రంగం..కీలక మైలురాయిని దాటిందని పేర్కొన్నారు. చంద్రయాన్ 3 రాకెట్ ప్రయోగానికి సంబంధించి హైదరాబాద్ కీలక పాత్ర పోషించిందని, శ్రీహరి కోట నుంచి రాకెట్ ప్రయోగం చేయగా చంద్రయాన్-3 రాకెట్ తయారీకి కావల్సిన పలు విడిభాగాలు హైదరాబాద్ లోని నాగసాయి ప్రెసెసియన్ ఇంజినీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తయారు చేయడం అభినందనీయం అన్నారు. రోవర్, ల్యాండర్, ప్రొపల్షన్ మాడ్యుల్స్‌లో బ్యాటరీలు ఏర్పాటు చేసుకునే విడి భాగాలను హైదరాబాద్ లోని కూకట్ పల్లిలో తయారు చేయడం జరిగిందని, ప్రశాంత్ నగర్‌లోని ఈ కంపెనీ యజమాని డీ.ఎన్ రెడ్డి 1998 నుంచి ఇస్రో ప్రయోగించిన 50 శాటిలైట్లకు పలు విడి భాగాలు అందించడం గర్వకారణం అన్నారు. ఇప్పుడు కూడా చంద్రయాన్ 3 కోసం పలు స్పేర్ పార్ట్స్‌ని తయారు చేసి అందించారని పేర్కొన్నారు.

# కార్పొరేట్ ఫీజుల దోపిడీని అరికట్టాలి




**బానోతు బద్రునాయక్**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

జిల్లా కేంద్రం , ఖమ్మం నగరం లో విచ్చలవిడిగా వెలసిన కార్పొరేట్ పాఠశాలలు , కార్పొరేట్ కళాశాలలో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రునాయక్ డిమాండ్ చేశారు . గురువారం ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు . జిల్లా యంత్రాంగం దృష్టి సారించి , ఎన్ని పాఠశాలలకు ఎన్ని కళాశాలలకు అనుమతులున్నాయి ? నిర్ణీత ఫీజు కాకుండా అధిక ఫీజుల ను వసూలు చేస్తూ , దోపిడీ పాల్పడుతున్న యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు . ఎలాంటి అనుమతులు లేనటువంటి పాఠశాలలో, కళాశాలలో అదేవిధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల , కళాశాల ల గుర్తింపును రద్దు చేయడంతో పాటు వెంటనే వాటిని మూసివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫీజుల దోపిడి వల్ల దళిత, గిరిజన విద్యార్థులతో పాటు ముస్లిం మైనార్టీ విద్యార్థులు కూడా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, వారంతా చదువులకు దూరమై పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు . విద్యా హక్కు చట్ట ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు తమ విద్యాసంస్థలలో అవకాషం కల్పించాల్సి ఉండగా ఆ నిబంధనను నిర్లక్ష్యంగా విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో పాటు కేవలం ఒక బ్రాంచ్ కే అనుమతులు తీసుకొని వందల బ్రాంచులను నడుపుతూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు . విద్యాశాఖ అధికారులు వీటిపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో గిరిజన సంఘాల జేఏసీ, ఐక్యవేదిక ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలు తలపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్.హెచ్.ఎస్ జిల్లా కార్యదర్శి కోటేష్ నాయక్, జంపా నాయక్, గౌరవ సలహాదారుడు కిషన్ నాయక్, పాలేరు ఇంచార్జ్ నెహ్రూ నాయక్, జిల్లా నాయకులు వీరన్న నాయక్, మోహన్ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్‌గా పొంగులేటి

## చైర్మన్‌గా మదుయాష్కి
## ప్రకటించిన పీసీసీ, అంగీకరించిన ఏఐసీసీ

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తాయనే ప్రచారం జరుగుతున్న క్రమంలో ఎన్నికలకు సర్వం సిద్దమవుతుంది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రాన్ని దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ అదిష్టానం ప్రయత్నాలు చేస్తుండగా, నేరుగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీలు తెలంగాణలో పర్యటిస్తూ కార్యకర్తలకు, నాయకులకు భరోసా కల్పిస్తున్నారు. అందులో భాగంగానే అన్ని కమిటీలను నియమిస్తున్న కాంగ్రెస్ పార్టీ శుక్రవారం కొత్త కమిటీని ఏఐసీసీ ఆదేశాల మేరకు ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ గా మాజీ ఎంపీ మధుయాష్కిని నియమించగా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్ గా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ గా సయ్యద్ హుస్సేన్ ను నియమిస్తూ ఏఐసీసీ ఉత్తర్వూలు జారీ చేసింది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జులై 2న ఖమ్మం నగర కేంద్రంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన 12 రోజుల్లోనే రాష్ట్రంలోనే అత్యంత కీలక పదవి రావడం గమనర్హం.సీఎం కేసీఆర్ ను ఓడించడమే లక్ష్యంగా దూసుకపోతున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జడ్ స్పీడ్ కు ఫిదా అయిన ఏఐసీసీ అధిష్టానం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎన్నికల ప్రచార బాధ్యతలను అప్పగించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పీసీసీ సభ్యులు, అధికార ప్రతినిధులు అందరు అభినందనలు చెబుతున్నారు.

# పెద్దమ్మ తల్లికి బోనాలు

**ఏన్కూరు జూలై 14 (విజయం న్యూస్)**



**ఏన్కూరులో శుక్రవారం పెద్దమ్మ తల్లికి భక్తులు బోనాల వేడుక జరిపారు. స్థానిక సాయిబాబా ఆలయంలో కొలువై ఉన్న కనకదుర్గ.. పెద్దమ్మ తల్లికి గ్రామస్తులు బోనాలు ఎత్తుకొని వచ్చి బోనాలు సమర్పించారు.వర్షాలు కురవాలని, పంటలు పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని దేవతలను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు ఆవుల నరసయ్య, ప్రధాన అర్చకులు మేదూరి కిరణ్ కుమార్ భక్తులు పాల్గొన్నారు.**